తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# గరుడాద్రి వాసా.. గోవిందా!

### గరుడ వాహనంపై విహరించిన మలయప్పస్వామి





తిరుమల, అక్టోబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:
జగన్నాటకసూత్రధారి శ్రీమలయప్పస్వామి తనకిష్టమైన గరుడునిపై విహరిస్తూ శనివారం రాత్రి భక్తజనానికి దర్శనమిచ్చాడు. కన్నులపండువగా జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు రాత్రి 7గంటలకు చల్లటిగాలుల కారుమబ్బుల మధ్య గరుడసేవ ఆరంభమైంది. భక్తుల గోవిందనామ్మరణల మధ్య ఆలయమాఢవీధుల్లో గరుడునిపై ఏడు కొండలవాడు భక్తులను కటాక్షించాడు. శ్రీవిల్లిపుత్తూరు గోదాదేవి ప్రత్యేక పూలమాలలు, సహస్రనామమాలలు, మకరకంఠి, పచ్చలహారం, చెన్నై అలంకృత ఛత్రాలు స్వామివారి గరుడవాహనసేవకు మరింత శోభను చేకూర్చాయి. మాఢవీధుల్లో వేచివున్న భక్తజనానికి స్వామివారు నేనున్నానంటూ అభయమిచ్చాడు. అత్యంత భద్రత, పటిష్ట ఏర్పాట్లు నడుమ గరుడసేవ ప్రశాంతంగా ముగిసింది. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు లలిత్ దంపతులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత కుమార్‌మిశ్ర, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకలఅశోక్‌కుమార్, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మూరంశెట్టి రాములు, కృష్ణమూర్తి వైద్యనాధన్, మధుసూదన్‌యాదవ్, మారుతీప్రసాద్, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

### తిరుపతి నగరపాలక సంస్థకు

## ప్రతిష్టాత్మక అవార్డు



రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మంత్రి ఆదిమూలపు సురేష్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ శిరీష

తిరుపతి( కార్పోరేషన్), అక్టోబర్ 1 ప్రభాతవార్త:
సపాయి మిత్ర సురక్షిత సహార్ విషయంతో ప్రతిష్టాత్మక రాష్ట్రపతి అవార్డును తిరుపతి నగరపాలక సంస్థకు లభించడంతో న్యూఢిల్లీలో రాష్ట్ర పతి చేతుల మీదుగా ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషా, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డిలు స్వీకరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో ఒకటి నుంచి పది లక్షల జనాభా కలిగిన మున్సిపల్ కార్పొరేషన్‌లలో మొదటి ర్యాంక్ సాధించడంతో ఈ అవార్డు తిరుపతి నగరపాలక సంస్థకు దక్కింది.

### చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు

## రాష్ట్ర స్థాయిలో 6వ స్థానం

చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త:
స్వచ్ఛ సర్వేక్షణ్-2020లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో 153వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు సాధించింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2020 ర్యాంకులను కేంద్ర ప్రభుత్వం శనివారం సాయంత్రం ప్రకటించింది. ఇందులో 1-10 లక్షల జనాభా వున్న నగరాల కేటగిరిలో జాతీయ స్థాయిలో 382 నగరాలతో పోటీ పడిన చిత్తూరు నగరం 153వ ర్యాంకు సాధించింది. అలాగే రాష్ట్ర స్థాయిలో 28 నగరాలతో పోటీ పడిన చిత్తూరు నగరం 8వ ర్యాంకు సాధించింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2020లో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ 3,433.86 మార్కులు కైవసం చేసుకొంది.

## గజగజలాడిస్తున్న జంట ఏనుగులు





అటవీ ప్రాంతంలో ఉన్న ఏనుగు, ఏనుగులు ధ్వంసం చేసిన వేరుసెనగ పంట

రామకుప్పం, అక్టోబర్ 1 ప్రభాతవార్త
మండలంలోని సింగసముద్రం పంచాయతీలో జంట ఏనుగులు ప్రజలు, రైతులను గజగజలాడిస్తున్నాయి. ఏ క్షణంలో పంటలపై పడి దాడులు చేస్తాయోనని ఆందోళనలో ఉన్నారు. మరో పక్క అటవీ సిబ్బంది ఏనుగుల జాడను తెలుసుకుని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గత నాలుగురోజులుగా ఏనుగులు జీడిమాకులపల్లి, సింగసముద్రం, కుప్పిగానిపల్లి, చింతమానత్తం గ్రామాల వద్ద సంచరిస్తూ పంటలను ధ్వంసం చేశాయి. కాగా జంట ఏనుగుల్లో ఓ ఏనుగు గర్భవతిగా ఉన్నట్లు రైతులు తెలిపారు. ఈ ఏనుగులు గ్రామాల సమీపంలోనే ఉండడంతో రైతులు, గొర్రెలు, పశువులు మేపేందుకు జనం భయపడుతున్నారు. వారం క్రితం కుప్పం మండలంలో గణేష్‌పురం వద్ద వ్యకి_పై దాడి చేసిన ఏనుగులు ఇటుగా వచ్చి మకాం వేశాయి. అటవీఅధికారులు చర్యలు చేపట్టాలని

### బాలత్రిపురసుందరిగా గంగమ్మ దర్శనం



దేవీనవరాత్రుల్లో శనివారం తాతయ్యగుంట గంగమ్మ బాలత్రిపురసుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

## హైలెవల్ టెక్నాలజీతో రైల్వే వంతెన నిర్మాణం

### తడ, సూళ్లూరుపేట మధ్య శరవేగంగా జరుగుతున్న పనులు

తడ, అక్టోబర్ 1 ప్రభాతవార్త
తడ మండలం అక్కంపేట, సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ల మధ్య కాళంగినది వంతెనపై రైల్వే వంతెన నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. కాళంగినది, పాముల కాలువలు కలుస్తున్న చోట వరద నీళ్లు వేగంగా వచ్చి ప్రవహిస్తూ ఆ సమీప గ్రామా లను ముంచెత్తుతుంటాయి. ఈ ప్రదేశాన్ని గెరండాలుగా పిలుస్తారు. గతంలో వంతెన నిర్మాణం పాతకాలపు పరిజ్ఞానంతో గెరండాలుగానే నిర్మించేవారు. అయితే ఈ రైల్వేవంతెన ప్రాధాన్యత గుర్తించి ప్రస్తుతం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పీఎస్‌సీ గడ్డర్లు వేస్తూ వంతెనను పునర్నిర్మిస్తున్నారు. గతంలో ఉన్న స్టీలు గడ్డర్లకు బదులు ఈ సరికొత్త గడ్డర్లను అమర్చి వంతెన నిర్మాణం రూపుదాల్చుతోంది. దక్షిణ రైల్వే అధికారులు ఈ పనులను వేగవంతం చేశారు. అప్పుడప్పుడు ఈ మార్గంలో రైళ్లను నిలుపుదల చేసి భారీ యంత్రాల సాయంతో పనులు జరుపుతున్నారు. ప్రస్తు తం ఈ బ్రిడ్జి నంబరు 167ను సూళ్లూరుపేట నుంచి చెన్నై వెళ్లే మార్గం అప్‌లైన్‌లో పనులు పూర్తి చేస్తున్నారు. మళ్లీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతులు తీసుకొని మరొక లైన్‌ను కూడా పునర్నిర్మిస్తామని



రైల్వే అధికారులు అంటున్నారు. ఈ వం తెన నిర్మాణం పూర్తయితే ఈ మార్గంలో వరద ముంపు తగ్గడంతో పాటు ప్రతిసారి తక్కువ వేగంతో రైళ్ల నడిచే పరిస్థితి నుంచి మరింత స్పీడుగా రైళ్లను నడిపే అవకాశం లభిస్తుందని ప్రయాణికులు, సమీపగ్రామాలప్రజలు కూడా ఆశిస్తున్నారు.

### శ్రీచెంగాళమ్మకు మహాలక్ష్మి అలంకారం



సూళ్లూరుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త
సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీమహాలక్ష్మి అలంకారంతో శనివారం దర్శనమిచ్చింది. అలంకారానికి ఉభయకర్తలుగా నాయుడుపేటకు చెందిన ఓడూరు మునికృష్ణారెడ్డి, పావని దంపతులు వ్యవహరించారు. చండీయాగానికి అట్రంబాకం దొరబాబురెడ్డి, సుహాసిని దంపతులు ఉభయకర్తలుగా ఉన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సూళ్లూరుపేటకు చెందిన కవితా బృందంచే చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

### నామినేటెడ్ పోస్టుల భర్తీలో

## రిజర్వేషన్ల కిరికిరి

చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త:
నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయడంలో ఖరారు చేసిన రిజర్వేషన్లపై తిరకాసు నెలకొంది. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నామినేటెడ్ పోస్టుల భర్తీలోను 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జిల్లాలోని 10 వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాల ఏర్పాటుకు జిల్లా అగ్రి టేడ్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్, కలెక్టర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదంతో రిజర్వేషన్లు ఖరారు చేసి పంపారు. ఈ మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లు, పాలవర్గ సభ్యులను ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపాలని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారం అందింది. జిల్లా స్థాయిలో ఖరారు అయిన మార్కెట్ కమిటీ ఛైర్మన్ల రిజర్వేషన్ల ప్రకారం చిత్తూరు, పుంగనూరు, పెనుమూరు, పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్లు ఓసి జనరల్‌కు కేటాయించారు. అలాగే నగరి, రొంపిచెర్ల కమిటీల ఛైర్మన్లు ఓసి మహిళ, కుప్పం, ఎస్‌ఆర్‌పురం మార్కెట్ కమిటీ ఛైర్మన్లు బీసీ జనరల్, సోమల మార్కెట్ కమిటీ బీసీ మహిళ, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎస్సీ మహిళలకు ఖరారు చేశారు. ఈ మేరకు ఛైర్మన్లు, పాలకవర్గ సభ్యుల నియామకానికి పేర్లను ప్రతిపాదించాలని సంబంధిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారం అందింది. జిల్లాలో కొంత మంది ఎమ్మెల్యేలు రిజర్వేషన్లు ఖరారు చేసిన మేరకు ఛైర్మన్, పాలకవర్గ సభ్యుల పేర్లను ప్రతిపాదించి సమర్పించడంతో ఆ మేరకు కొన్ని మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలు ఏర్పాటు అయ్యాయి. చిత్తూరు, పలమనేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్, పాలకవర్గ సభ్యులకు రిజర్వేషన్ల మేరకు స్థానిక ఎమ్మెల్యేలు పేర్లను ప్రతిపాదించి పంపడంతో ఈ పాలకవర్గాలు ఖరారు అయ్యాయి. అలాగే కుప్పం, పెనుమూరు మార్కెట్ కమిటీలకు పేర్లు ఖరారు చేయడంతో త్వరలో ఈ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. పుంగనూరు, సదుం, రొంపిచెర్ల మార్కెట్ కమిటీల పాలకవర్గాల పేర్లను సైతం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇప్పటికే ఖరారు చేశారు. ఈ మేరకు ఈ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలు త్వరలో ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువడనున్నాయి. అలాగే నగరి, బంగారుపాళ్యం, ఎస్‌ఆర్‌పురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ల పేర్ల ఖరారుకు జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ మార్కెట్ కమిటీల్లో ప్రస్తుతం జిల్లా స్థాయిలో ఖరారు చేసిన రిజర్వేషన్లు మార్పు చేయాలని ఆయా ప్రజాప్రతినిధులు కోరుతుండటంతో ఈ మార్కెట్ కమిటీల పాలకవర్గాల ఏర్పాటులో మరింత జాప్యం జరుగుతున్నది. నగరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఓసి మహిళలకు రిజర్వ్ కాగా, ఎస్‌ఆర్‌పురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి బీసీ మహిళ, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి ఎస్సీ మహిళలకు రిజర్వ్ అయ్యింది. ఈ రిజర్వేషన్లలో ఒకటి రెండు మార్పు చేసి ఖరారు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు పేర్కొంటుండటంతో ఈ మార్కెట్ కమిటీల పాలకవర్గాల ఖరారులో జాప్యం అనివార్యం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి.

# సంక్షేమ రాజ్యం దిశగా సిఎం వైఎస్ జగన్ అడుగులు

**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: రాష్ట్రంను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ రాజ్యం దిశగా తీ సుకెళ్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చిత్తూ రు మున్సిపల్ కార్పొరేషన్, చిత్తూరు రూరల్, గుడిపాల మండలా ల్లోని 3వ విడత వైఎస్ఆర్ చేయూత లబ్ధిదారులకు మెగా చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ 60 సంవత్సరాల వయసు పైబడిన మహిళలకు వైఎస్ఆర్ చేయూత పథకం కింద 3వ విడత నిధులను



ప్రస్తుతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విడుదల చేశారన్నారు. మేయర్ అముద మాట్లాడుతూ పథకాలను లబ్ధిదారులు సద్వి నియోగం చేసుకొని ఆర్థికంగా ముందడుగు వేయాలని పిలుపు నిచ్చా రు. కమిషనర్ డాక్టర్ జె.అరుణ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక లబ్దిని మహిళలు సద్వినియోగం చేసుకొని సంత కాళ్ళపై నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముదలు 11,795 మంది లబ్దిదారులకు 3వ విడతవైఎస్ఆర్ చేయూత పథకం కింద రూ.22.11 కోట్ల రూపాయల మెగాచెక్కులుబహుకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యుటీ మేయర్‌లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు : ఒకరు దుర్మరణం



గంగవరం, అక్టోబరు 1, ప్రభాతవార్త : బెంగళూరు చెన్నై జాతీయ రహదారిపై ఓ కారు ఓ ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని పత్తికొండ వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. మండలంలోని పత్తికొండ గ్రామానికి చెందిన బద్రి(46) అనే వ్యక్తి పలమనేరు పట్టణంలో దర్జీగా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బద్రి ఇంటి నుండి పలమనేరుకు తన స్కూటీలో రహదారికి ఎడమ వైపు నెమ్మదిగా వెళ్తుండగా నెల్లూరుకు చెందిన శ్రీధర్ అనే వ్యక్తి బెంగళూరు నుండి పలమనేరు వైపుకు కారును వేగంగా నడుపుతూ ద్విచక్రవాహనాన్ని ఢీకొని దాదాపు 100 మీటర్లు రహదారిపై దూసుకుపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బద్రి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఎస్ఐ సుధాకర్‌రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహన్ని శవ పరీక్ష నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి బార్య ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు.

## వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ

చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: ప్రపంచ వయోవృద్దుల దినోత్సవంను పురస్కరించుకొని శనివారం నగరంలోని తపోవనం వృద్ధాశ్రమంలోని వృద్దులకు కమీషనర్ డాక్టర్ జె.అరుణ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ డాక్టర్ జె.అరుణ వృద్ధాశ్రమంలోని వృద్దులను అప్యాయంగా పలుకరించి తన కుమారుడు కార్తీక్ చేతుల మీదుగా దుప్పట్లను అందజేశారు. అలాగే కమీషనర్ వృద్దులకు పండ్లను అందజేసి ఆరోగ్యంను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తపోవనం ఆవరణలో కమీషనర్ డాక్టర్ జె.అరుణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం గోపి, డిఇ రమణ తదితరులు పాల్గొన్నారు.

## కర్రలతో మహిళపై దాడి.. పోలీసులకు ఫిర్యాదు



కుప్పంరూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త గుడుపల్లె మండలం బూరుగులపల్లికి చెందిన తన తల్లిపై గ్రామానికి చెందిన వెంకటేశు అనుచరులు కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయప రచినట్లు బాధితుడు శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తీవ్రంగా గాయపడ్డ మహిళ భాగ్యమ్మ కుప్పం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. బాధితుడి కథనం మేరకు వివరాలిలా.. శనివారం ఉదయం తన తల్లి భాగ్యమ్మ ఇంటి పనులు చేస్తుండగా తమ గ్రామానికే చెందిన వెంకటేశు, అతని అనుచరులు కలసి కర్రలతో తన తల్లిపై దాడి చేశారన్నారు. అక్కడే ఉన్న తన చిన్నాన్న నారాయణ వారిని అడ్డుకోబోగా అతనిని సైతం కొట్టార న్నారు. కర్రలతో దాడిలో తన తల్లి స్పృహ కోల్పోయిందన్నారు. ఈ విషయంగా తన తల్లిని, చిన్నాన్నను ఎందుకు కొట్టారని ప్రశ్నిస్తే తనను సైతం చంపేస్తామని బెదిరించారన్నారు. ఇప్పటికే తమ కుటుంబంపై వెంకటేశు 12సార్లు దాడి చేశాడన్నారు. తమ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని కోరుతున్నాడు.

## గణనాధుని సేవలో పలువురు ప్రముఖులు!

కాణిపాకం, అక్టోబర్ 1 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, టిటిడి మాజీ బోర్డు సభ్యుడు, కర్ణాటక మాజీ రాజ్యసభ సభ్యుడు కుబేంద్రారెడ్డి, చిత్తూరు జడ్పీ చైర్మన్ జి.శ్రీనివాసులులు వేర్వేరుగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రవిప్రసాద్, ఆలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడవిని తలపిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం



పాలసముద్రం, అక్టోబర్ 1 ప్రభాతవార్త: కల్లకపటం లేని చిన్న పిల్లలు ఉదయం నుండి సాయంత్రం వరకు వుండాల్సిన అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో చిట్టడవి తయారైంది. అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో గుబురుగా మొక్కలు పెరగడంతో వీటి పరిసరాల నుండి పాములు, ఇతర కీటకాలు వస్తున్నాయి. పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీ చలమరాజు ఇండ్లు అంగన్‌వాడీ కేంద్రం దుస్థితి ఇది. ఈ అంగన్‌వాడీ కేంద్రంకు అనునిత్యం పాతిక మంది చిన్నారులు వచ్చి ఉదయం నుండి సాయంత్రం వరకు వెళ్తారు. వీరి బాగోగులు చూడటం కోసం ఒక అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా వుంది. అయితే అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో ఏపుగా పిచ్చిమొక్కలు పెరిగి అడవిని తలపించేలా చేస్తోంది. ఈ చెట్ల మధ్యలోకి పిల్లలు ఆడుకోవడానికి వెళ్ళినా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని అంగన్‌వాడీ కార్యకర్త, ఆయాలు ఆ పిల్లలను అటువైపు వెళ్ళనీయ కుండా కట్టడి చేస్తుంటారు. అంగన్‌వాడీకేంద్రంపరిసరాల్లోవున్నపిచ్చిమొక్కలనుతొలగించి పిల్లలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా స్థానిక సర్పంచ్‌తో పాటు అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## విఆర్‌ఎస్‌కు గంటామోహన్ దరఖాస్తు



చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: తూర్పు ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానం నుండి ఎస్టీయు అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమైన రాష్ట్ర ఎస్టీయు అసోసియేట్ అధ్యక్షుడు గంటామోహన్ స్వచ్ఛంధ పదవి విరమణకు శనివారం దరఖాస్తు చేసుకొన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఇఓ శ్రీరామ్ పురుషోత్తంను కలిసి ఆయన స్వచ్ఛంధ పదవి విరమణ కోసం దరఖాస్తు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు పెద్దిరెడ్డి దేవరాజులురెడ్డి, ఆర్థిక కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి, ఎస్టీయు నాయకులు పరంధామ తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడిని అప్పగించాలని ట్రాఫిక్ స్టేషన్ ఎదుట ధర్నా

చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: చిత్తూరు నగర పరిధిలోని ఓటి చెరువు సమీపంలో రెండురోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో శేఖర్(54)కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ పోలీసులు ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకొని నిందితుడు చరణ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. తీవ్రంగా గాయపడిన శేఖర్‌ను చికిత్స నిమిత్తం ముందు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆపై తిరుపతి రుయా ఆసుపత్రి తీసుకెళ్ళారు. అక్కడి నుండి శేఖర్‌ను మళ్ళీ ఇంటికి తీసుకొచ్చారు. శేఖర్ పరిస్థితి విషమంగా వుండటంతో మళ్ళీ అతనిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. ఈ క్రమంలో శేఖర్ ఆసుపత్రిలో మృతి చెందాడు. దీంతో ఆగ్రహం చెందిన స్థానికులు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేసి ద్విచక్ర వాహనం నడిపిన వ్యక్తిని తమకు అప్పగించాలని అతని నుండి నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ మేరకు ట్రాఫిక్ ఎస్ఐ జయప్ప ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ చైర్మన్ డా॥సుధీర్‌చే ఎంపి రెడ్డెప్ప జన్మదిన వేడుకలు



కుప్పంరూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్. రెడ్డెప్ప జన్మదిన వేడుకలను శనివారం కుప్పం మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. స్థానిక వైఎస్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ఈసందర్భంగా ఛైర్మన్ డా॥ సుధీర్ మాట్లాడుతూ ఎంపి రెడ్డెప్ప సంపూర్ణ ఆరోగ్యం కలిగి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి కి ఎదగాలని, కుప్పం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ఎంపికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి అశ్విని మురుగేష్, కౌన్సిలర్లు రాజ్‌కుమార్, మోహన్‌రా ం , గణపతి, రంగయ్య, ఆంజనేయస్వామి గుడి ఛైర్మన్ కుమరేష్, సర్పంచ్ రాజేంద్ర, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మాజీ లోక్‌సభ స్పీకర్ బాలయోగికి టిడిపి నేతల నివాళులు

చిత్తూరురూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త: మాజీ లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి జయంతిని పురస్కరించుకొని శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, నారాయణస్వామి, సతీష్, రవి, హరిక్రిష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమమే లక్ష్యంగా విధులు

**- జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ కరుణకుమార్**

చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: వయోవృద్ధుల సంక్షేమమే లక్ష్యంగా అధికారులు విధులు నిర్వర్తించాలని జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ ఐ.కరుణకుమార్ అన్నారు. చిత్తూరు తపోవనం వృద్ధాశ్రమంలో శనివారం ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ ఐ.కరుణకుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చట్టాలు చేసి అమలు చేస్తోందని ఆ మేరకు చట్టాలను సద్వినియోగం చేసుకొని వయోవృద్ధులు క్షేమంగా వుండాలన్నారు. ఆర్డీఓ డాక్టర్ రేణుక మాట్లాడుతూ ప్రభుత్వం వయో వృద్ధుల కోసం అమలు చేసే పథకా లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి వై.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 2022-23 సంవత్సరానికి 1.48 లక్షల మంది వయో వృద్ధులకు నెలకు 2,500 రూపాయలకు చొప్పున ప్రభుత్వం 222 కోట్ల రూపాయల పెన్షన్లను జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రతి నెలా పంపిణీ చేస్తోందన్నారు. హెల్ప్ ఏజ్ ఇండియా ప్రతినిధి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రభుత్వం జాతీయ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి కానుకలో ఇన్ని తిరకాసులా..?

చిత్తూరురూరల్, అక్టోబరు 1ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా వైఎస్సార్ పెళ్లికానుక, షాదితోపా పేరుతో విడుదల చేసిన ప్రకటన అనేక తిరకాసులతో ముడిపడి వున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పెళ్లి చేసుకున్న తర్వాత దరఖాస్తులు చేసుకొంటే సచివాలయ సిబ్బంది, ఎంపిడివో, డిఆర్‌డిఏ పిడి, జిల్లా కలెక్టరు ఇంతమంది పరిశీలించిన తర్వాత మంజూరు చేస్తారనడం, అలాగే ఈ పథకంలో లబ్ది పొందాలంటే పదవతరగతి ఖచ్చితంగా పాస్ అవ్వాలనీ, 300 యూనిట్లు కన్నా తక్కువ కరెంటు వినియోగించాలని తిరకాసు పెట్టడం తలతిక్క వ్యవహారంగా వుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్‌యాదవ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మేషక్ తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మీదేవిగా ముత్యాలమ్మ



బంగారుపాళ్యం, అక్టోబర్ 1 ప్రభాతవార్త: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం బంగారుపాళ్యంలో వెలసిన గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. మూల విరాట్ అమ్మవారికి ఆలయ అర్చకులు మురళీస్వామి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ మూర్తిని మహాలక్ష్మీదేవిగా వివిధ పుష్పాలతో అలంకరించారు. ఉత్సవానికి ఉభయదారులుగా హేమలత నాగిరెడ్డి, ప్రియాంక ప్రేమ్, భారతి సుబ్రమణ్యం, సరోజమ్మ బాబురావులు వ్యవహరించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఎంబి కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు రుద్రప్ప, జయచంద్రరాజు, చిట్టిబాబు తదితరులు ఉత్సవానికి తగు ఏర్పాట్లు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు మహాలక్ష్మీదేవి అలంకరణలో వున్న అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు. అమ్మవారి తీర్థప్రసాదాలు భక్తులకు పంచి పెట్టారు.

## మైనార్టీ విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: మైనార్టీ విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి చిన్నారెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు షావుకారుపేటలో శనివారం మైనార్టీ సంక్షేమ శాఖ, ఉర్దూ అకాడెమీ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రంను జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి చిన్నారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కో-అప్షన్ సభ్యుడు అన్నూ, కార్పొరేటర్లు సయ్యద్, హిందు, వైకాపా మైనార్టీ నాయకులు అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

సూళ్ళూరుపేట, కోట, వెంకటగిరి, బాలాయపల్లి దొరవారిసత్రం,

## శ్రీ వేంకటేశ్వరునికి కస్తూరి చందనాలంకారం



సూళ్ళూరుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త సూళ్ళూరుపేటలోని శ్రీ మద్వేంకట రామ్మూర్తి దేవస్థానంలో పెరటాశి నెల రెండో శనివారం సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామికి కస్తూరి చందన అలం కారాన్ని ప్రత్యేకంగా చేశారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. చెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్‌దువ్వూరుబాలచంద్రారెడ్డి, ట్రస్టుబోర్డుసభ్యులుముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, కళత్తూరు జనార్దన్‌రెడ్డిలు వేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. దేవస్థానం మేనేజింగ్ ట్రస్టీ బీరక రాంబాబు వీరిని ఘనంగా సన్మానిం చారు. అలాగే ఈ నెల 15వ తేదీన భారీ అన్నదాన కార్యక్రమం చేపట్టను న్నామని, దాతలు ముందుకొచ్చి స్వచ్ఛంధంగా సహాయ సహకారాలు అందజేయాలని వారు కోరారు.

## షిరిడీ సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

సూళ్లూరుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త సూళ్లూరుపేటలోని కస్వారెడ్డిపాలెంలో గల షిరిడీ సాయిబాబా ఆలయంలో శరన్నవ రాత్రుల సందర్భంగా శనివారంప్రత్యేకపూజలునిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవలే ఆలయానికి కొన్ని ముఖ్యమైన అభివృద్ధి పనులు చేపట్టి ఆధునీకరణ చేశారు. ఈ సందర్భంగా షిరిడీ సాయిబాబా ఆలయానికి పట్టణంలోని శ్రీచెంగాళమ్మ, శ్రీనాగేశ్వరస్వామి, శ్రీబాలాంజనేయస్వామి దేవస్థానాల చైర్మన్లను పిలిచి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు వారిని ఘనంగా సన్మానించారు. అలాగే షిరిడీ సాయిబాబా ఆలయ ఆధునికీకరణకు సహకరించినదాతలను, ఉభయకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు బాలచంద్రారెడ్డి, సీహెచ్‌సుబ్రహ్మణ్యంరెడ్డి అయితా శ్రీధర్, కళత్తూరు జనార్ధన్‌రెడ్డి, ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, చెంగాళమ్మ దేవస్థానంకార్యనిర్వహణఅధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, మందిర అధ్యక్షులు పాదర్తి రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

## వచ్చే నెల 6న ద్విచక్రవాహనాలు వేలం

**స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ప్రసన్న లక్ష్మీ**

వాకాడు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: వాకాడు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిధిలో ఇటీవల జరిపిన దాడుల్లో పట్టుబడ్డ ఏడు వాహనాలను అక్టోబర్ 6వ తేది బహిరంగ వేలం వేయనున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ప్రసన్న లక్ష్మీ తెలిపారు. ఈ వేలం పాటలను ఈనెల 3వ తేది నిర్వహించాల్సి వుండగా దసరా ఉత్సవాల నేపథ్యంలో బ్యాంకులకు వరుస సెలవు వచ్చిందన్నారు. అయితే సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు నవంబర్ 6వ తేది వేలం పాటలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ధరల వివరాలిలా వున్నాయి. హీరో హోండా ఫ్యాషన్ ప్లస్ బ్లూ మోటార్ బైక్ మూడు వేల రూపాయలకు, టీవీఎస్ గ్రీన్ కలర్ 7 వేల రూపాయలు, యమహా సిమెంట్ కలర్ 20 వేల రూపాయలు, ఎల్లో కలర్ అప్పీ ఆటో 55 వేల రూపాయలు, గోల్డ్ ఎల్లో కలర్ బజాజ్ మాక్సీ మాఆటో 1.45,లక్షల, పల్సర్ బైక్ 28 వేలు, గ్లామర్ కలర్ బైక్ 15 వేల రూపాయలుగా నిర్ణయించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పదిశాతం దరావత్తు చెల్లించాలని తెలిపారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమక్షంలో వాహనాలు వేలం వేస్తామని తెలిపారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## తడ ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు

తడ, అక్టోబర్ 1 ప్రభాతవార్త తడ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం పెరటాశి మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమిళనాడు సరిహద్దుల్లో తిరవణి నెలగా పిలిచే ఈ మాసంలోని శనివారాలకు అధిక భక్తులు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఈ సారి తిరుమల కొండ మీద గరుడోత్సవం జరుగుతున్న రోజే తిరవణి నెల శనివారం రావడంతో భక్తులు మరింత ఉత్సాహంగా పూజల్లో పాల్గొన్నారు. పలు వైష్ణవాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. ఇళ్ల వద్ద కూడా వెంకటేశ్వరుని భక్తిశ్రద్ధలతో ప్రసాదాలు పెట్టి పూజించారు. మరోవైపు దసరా ఉత్సవాల్లో భాగంగా శివాలయాల్లోనూ అమ్మణ్ణికి అలంకారాలు, అభిషేకాలు నిర్వహించారు. మొత్తంమీద శనివారం అన్ని గ్రామాల్లోనూ భక్తి కార్యక్రమాలు కొనసాగాయి.

## విద్యుత్‌షాక్‌తో మహిళ మృతి



చిల్లకూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త మండలంలోని ఓడూరు గ్రామ పంచాయితీలోని హరిజనవాడకు చెందిన పారిచర్ల మాధవి (27) విద్యుత్‌షాకు గురై మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు మృతి చెందిన మాధవి శనివారం ఉదయం టేబుల్ ఫ్యాన్ ఆన్‌చేసి ఇంటిని నీటితో శుభ్రం చేస్తుండగా ఒక్కసారి విద్యుత్‌షాకు తగలి మృతి చెందిందని వారు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే గూడూరు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మాధవి కుమారుడు, కుమార్తె ఉన్నారు. దీంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగి పోయింది.

## చెరువును తలపిస్తున్న రోడ్డు!

**- పట్టణంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు దుస్థితి ఇది - పట్టించుకోని అధికారులు - అవస్థలు పడుతున్న ప్రజలు**

సూళ్లూరుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రభుత్వాలు మారుతున్నాయ్, పాలకులూ మారుతున్నారు. కానీ సూళ్లూరుపేట పట్టణ నడిబొడ్డులోని అప్పటి జీఎన్‌టీ రోడ్డు, ప్రస్తుత ఆర్‌అండ్‌బీ రోడ్డు రూపురేఖలు మారడం లేదు. ఇప్పటికీ చిన్నపాటి వర్షం కురిసినా చెరువును తలపిస్తుంది. హోలీక్రాస్ జంక్షన్ నుంచి పట్టణంలోకి ప్రవేశించే మార్గంలో శ్రీ చైతన్య హైస్కూల్ వద్ద చిన్న పాటి వర్షం వచ్చినా పెద్ద చెరువును తలపిస్తూ వాహనాల రాకపో కలకు ఇబ్బందులు కలుగజేస్తోంది. వర్షం వచ్చేటప్పుడు అధికారులు నామమాత్రంగా వర్షపునీరు పోయే ఏర్పాటు చేస్తున్నప్పటికీ వర్షం కురిసి ఆ నీరు బయటకు వెళ్లేందుకు సుమారు రెండు మూడు గంటలకు పైనే పడుతుండటంతో ప్రజలకు బాధలు తప్పడం లేదు. ఈ ప్రక్రియకు శాశ్వత పరిష్కారాన్ని చేపట్టకుండా ఎన్నో సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు



వ్యక్తమవుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు ఎక్కువైపోవ డంతో వర్షపు నీరు డ్రైనేజి కాలువల్లోకి వెళ్లకుండా రోడ్డుపైనే నిలిచిపోతున్నాయి. గత కొన్నిరోజుల క్రితం హోలీక్రాస్ జంక్షన్ నుంచి మనోహర్ థియేటర్ సెంటర్ వరకు ఆక్రమణలను తొలగిస్తామని అధికారులు చెప్పినప్పటికీ ఒకవైపు మాత్రమే ఆక్రమణలు తొలగించి మరోవైపు తొలగించకుండా వదిలేశారు. ఆక్రమణలు తొలగిస్తే గాని వర్షపు నీటి బాధలు ప్రజలకు తప్పేటట్లు లేదు. పక్కా డ్రైనేజి వ్యవస్థ నిర్మించి వర్షపు నీరు రోడ్డుపై నిలవకుండా చూడాలని పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకవైపు ఆర్‌అండ్‌బీ అధికారులు ఈ విషయమై సక్రమంగా పట్టించుకోవడం లేదు. మరోవైపు మున్సిపల్ అధికారులు సైతం ఏదో నామమాత్రంగా తమ పరిధిలో లేదంటూనే తాత్కాలికంగా పనులు చేస్తున్నారే గాని దీని కోసం శాశ్వతమైన ప్రణాళికలు రూపొందించకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. ఇప్పటికైనా స్పందించి అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇదేవిధంగా ఈ రోడ్డులోనే కొన్ని ప్రాంతాల్లో రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తోంది. వీటన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపితే సమంజసంగా ఉంటుంది.

## ఎమ్మెల్యే గారూ.. డాక్టర్ మధుసూదన్ బదిలీని ఆపండి

**- కోట మండల ప్రజల వినతి**

కోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త కోటలోని 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ మధుసూదన్‌ను గూడూరు ప్రభుత్వాసుపత్రికి బదిలీ చేయడం పట్ల కోట మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్ల నుంచి ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందిస్తూ మండల ప్రజల ఆదరాభిమానాలు పొందిన డాక్టర్ ఆకస్మిక బదిలీని నిలుపుదల చేయాలని కోట మండల ప్రజలు గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాదరావును కోరుతున్నారు. కోట ప్రభుత్వాసుపత్రికి ఏ సమయంలో వెళ్లినా సేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడిన డాక్టర్ మధుసూదన్‌ను బదిలీ చేయడం తగదని చెప్తున్నారు. అంతేకాకుండా కోట ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి శభాష్ అనిపించుకున్న ఈ డాక్టర్ బదిలీపై మండల ప్రజలు సర్వత్రా చర్చించుకుంటున్నారు. ప్రజలకు సేవలు అందించే డాక్టర్ బదిలీని రద్దు చేయాలని కోరుతున్నారు. ఈ విషయంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కూడా జోక్యం చేసుకొని మధుసూదన్‌ను కోటకు తిరిగినియమించాలనికోటమండలప్రజలు, అన్నిపార్టీల నాయకులు, స్వచ్ఛంధ సంస్థలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## కాళికాదేవి అలంకారంలో ముత్యాలమ్మ



చిల్లకూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త దేవిశరన్నవరాత్రులలో భాగంగా ఆరోరోజు ముత్యాలమ్మ అమ్మవారు శనివారం మూలవిరాట్‌కి వివిధ రకాల పూసల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అభిషేకాలు, చండీపారాయణం, సహస్రనా మార్చన ఘనంగా నిర్వహించారు. రాత్రి కాళికాదేవి అలంకారంలో సింహవాహనంపై కొలువుదీరి అర్ధరథంపై మాడ వీధులలో మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా కలవకొండ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహ స్వామి వారికి, రామారెడ్డివారిపాళెంలో ఉన్న మహాలక్ష్మమ్మ అమ్మవారికి దేవి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఇఒ కె.నవీన్‌కుమార్ ఉత్సవాలను పర్యవేక్షించారు.



తుమ్మలగుంట వెంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి గరుడవాహనంపై విహరిస్తున్న శ్రీనివాసుడు

ప్రభాతవార్త, తిరుపతి రూరల్

## వాల్మీకి జయంతి ఏర్పాట్లపై నేతల సమావేశం

కుప్పం, అక్టోబర్ 1 ప్రభాతవార్త కుప్పం వాల్మీకి సంక్షేమ భవనం వద్ద శనివారం నియోజకవర్గ వాల్మీకి కులముఖ్యనేతలు సమావేశమ య్యారు. ఈనెల తొమ్మిదవ తేది వాల్మీకి జయంతిని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఆరోజు వాల్మీకి భవనం వద్ద పూజ కార్యక్రమం, కుప్పంలో అన్న క్యాంటీన్ ద్వారా అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. వాల్మీకి కులస్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నేతలు ప్రేమ్‌కుమార్, బేటప్పనాయుడు, మునిరత్నం నాయుడు, జయ రాంనాయుడు, శ్రీనివాసులు, వెంకటస్వామి, మురళి, వెంకటరమణ, కృష్ణప్ప, గోవిందస్వామి, రామచంద్ర, బాబు, రామకృష్ణ, మల్లప్ప, ప్రభాకర్, విజయ్‌కుమార్, ప్రకాష్, రాజా, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరుమార్పుపై తెదేపా రిలే దీక్షలు

కుప్పం, అక్టోబర్ 1 ప్రభాతవార్త విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును వైకాపా ప్రభుత్వం తొలగించడానికి నిరసనగా ఈనెల 3నుంచి కుప్పం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయం పేర్కొంది. 3న రామకుప్పం, 4న శాంతిపురం, 5న గుడుపల్లె, 6న మల్లానూరు, 7న కుప్పం పట్టణంలో రిలే దీక్షలు జరుగుతాయన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

రామకుప్పం, అక్టోబర్ 1 ప్రభాతవార్త మండలంలోని విజలాపురంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయంకు ప్రముఖ న్యాయవాది అదే గ్రామానికి చెందిన అమర్‌నాథ్‌రెడ్డి యాభైవేల విరాళంగా అందించారు. గత రెండు నెలలుగా గ్రామంలో ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు చేపడుతున్నారు. లాయర్ అమర్‌నాథ్‌రెడ్డి భారీ విరాళ ం అందించడం పట్లగ్రామస్తులుహర్షంవ్యక్తంచేశారు

## మాజీ ఎమ్మెల్సీని పరామర్శించిన నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి



శాంతిపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త ఇటీవల చిత్తూరు జైలు నుంచి బెయిల్‌పై విడుదల అయి న మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులును శనివారం తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమా ర్‌రెడ్డి, పుంగనూరు ఇన్‌చార్జ్ చల్లాబాబురెడ్డి, తెదేపా సీనియర్ నేత మునికృష్ణ తదితరులు పరామర్శించారు. గౌనివారి స్వగృహంకు చేరుకుని చర్చించారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కేడర్, కార్యకర్తలకు అన్నివిధాలాఅండగా ఉంటారన్నారు. నేతలు జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, మణి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగుల ఫెడరేషన్ కార్యవర్గం ఎన్నిక



పెద్దపంజాణి, అక్టోబర్ 1 ప్రభాతవార్త మండల గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నూతన కార్య వర్గాన్ని పలమనేరు ఎన్జీఓ హోంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అధ్యక్షు డిగా శ్రీనివాసులు, అసోసియేట్ అధ ్యక్షుడిగా జయచంద్ర, ఉపాధ్యక్షులుగా ఆరిఫా, దివాకర్, కార్యదర్శిగా వెంక టేష్, కోశాధికారిగావినోద్‌కుమార్, జాయింట్ కార్యదర్శులుగా వేణు, సుజాత, సభ్యులుగా సమీ ఉల్లా, అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. వీరినితాలూకా ఎన్జీఓసంఘంఅధ్యక్షుడుఆనంద్‌బాబు, రాష్ట్రఉపాధ్యక్షుడుహరిఅభినందించారు

# ఆకట్టుకున్న.. మోహినీ అవతారం నృత్యరూపకం



ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:
కలియుగవైకుంఠం తిరుమలకొండపై అంగరంగవైభవంగా జరుగుతున్న వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలలో రోజుకో అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షిస్తుండగా, భక్తులు,కళాకారులు రోజుకో వేషధారణలతో స్వామివారిని ప్రసన్నంచేసుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, నృత్యాలు చేస్తున్నారు. ఎటుచూసినా సప్తగిరులు గోవిందనామస్మరణలతో,కళాకారుల కళానీరాజనంతో మారుమోగుతు న్నాయి. శనివారం ఉదయం పల్లకిసేవలో పలు ప్రాంతాల నుంచి భగవంతునిసేవలో తరించేందుకు వచ్చిన కళాకారులు కళానీరాజనం సమర్పించారు. టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన కళాబృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. 24 కళాబృందాలు ప్రదర్శనలిచ్చాయి.పశ్చిమగోదావరి జిల్లా పురుషోత్తపట్నంకు చెందిన గరుడాద్రి శేషాద్రి కళాబృందం మోహినీ అవతార నృత్యరూపకాన్ని చక్కగా ప్రదర్శించారు. క్షీరసాగర మధనంలో దేవతలు,రాక్షసులు అమృతం కోసం పోటీపడటం, మోహినీగా స్వామివారు రంగప్రవేశం .అమృతాన్ని దేవతలకు పంచడం వంటి ఘట్టాలను ప్రత్యేక వేషధారణలతో ఆవిష్కరించారు.

**-తప్పెట్లగుళ్ళ జానపదనృత్యం:**
శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు చెందిన కళాకారులు ప్రదర్శించిన తప్పెటగుళ్ళు జానపదనృత్యం భక్తులను ఆకట్టుకుంది. పాదానికి సిరిమువ్వలు, తొడకు పెద్దమువ్వలు,రంగురంగుల కాశికోట,ఛాతిపై తప్పెటను అమర్చుకుని కళాకారులు ప్రదర్శించారు. వీరు శ్రీవేంకటేశ్వరుడు, శ్రీరాముడు,శ్రీకృష్ణునికి సంబంధించిన కీర్తనలను జానపద బాణీలో పాడుతూ నృత్యం చేశారు. వీరు గుండ్రంగా తిరుగుతూ పైకి ఎగురుతూ నృత్యం చేయడం ఆకట్టుకుంది.

**-పలమనేరు కీలుగుర్రాలు:**
పలమనేరుకుచెందిన కళాకారులు కీలుగుర్రాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఇందులో పొడుగుకాళ్ళతో కళాకరులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. సుబ్రమణ్యస్వామి కావడి నృత్యం అద్భుతంగా సాగింది. ఇంకా బళ్ళారి డ్రమ్స్,చెక్కభజనలు, పౌరాణిక అంశాలతో రూపకాలు, భరతనాట్యం, కర్నాటక, పాండిచ్చేరి,మహారాష్ట్ర కళాకారుల జానపదనృత్యాలు కళారూపాలను ప్రదర్శించారు.

## బ్రహ్మోత్సవాల్లో నేడు 02.10.2022, ఆదివారం



**ఉదయం 8-10గంటలు "హనుమంతవాహనం"**
ఏడుకొండలవాడి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఆరవరోజు ఉదయం స్వామివారు వరదహస్తందాల్చిన వేంకటాద్రిరాముడుగా హనుమంతవాహనంపై ఊరేగుతాడు. హనుమంతుడు భగవద్భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతిస్థానం అద్వితీయం.



**-సాయంత్రం 4-5గంటలు: "స్వర్ణరథం"**
ఆదివారం జరిగే బ్రహ్మోత్సవ వాహనసేవల్లో సాయంత్రం 4గంటలకు ఆరవరోజు బంగారుదేవుడు బంగారురథాన్ని అధిరోహిస్తాడు. ఉభయ దేవేరులతో మలయప్పస్వామి స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిస్తాడు.



**రాత్రి 7-9గంటలు: "గజవాహనం"**
బ్రహ్మోత్సవాలలో ఆరవరోజురాత్రి గజవాహనంపై శ్రీనివాసప్రభువు కనువిందుచేస్తాడు. పూర్వం యుద్ధాలలో రథగజాశ్వాలను వాహనాలుగా ఉపయోగించేవారు. రాజుల పట్టాభిషేకసమయంలో గజాధిష్టితులను చేసి ఊరేగిస్తారు.

ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల

## "కమనీయం శ్రీకాంతునిరూపం"



తిరుమల,అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరుడు శనివారం ఉదయం కమనీయమైన శ్రీకాంతు నిరూపం ధరించి జగత్స మ్మోహకంగా మోహినీ అలంకారంలో పల్లకీపైభక్తులకు దర్శనమిచ్చాడు. సప్త గిరుల్లో జరుగుతున్న సాలకట్ల బ్రహ్మో త్సవాల్లో ఐదవరోజు శనివారం ఉదయం శృంగారరసాధిదేవతగా మోహి నీరూపంలో భక్తులకు ఏడుకొండలవాడు మోక్షంకలిగించాడు. ఏనుగులు, అశ్వాలు ముందుకు కదులుతుండగా భక్తుల కోలాటాలు, డ్రమ్స్ వాయిద్యాలు,ఇతర కళాప్రదర్శనల నడుమ ఊరేగింపు అత్యంత రమణీయంగా జరిగింది. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయా మోహానికి లొంగి వుందని, అదంతా తనలీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయ లోలులు కాక తప్పదని స్వామివారు చాటిచెప్పారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ ప్రశాంత్ కుమార్ మిశ్ర, తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ టి.రాజ, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు,జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, బోర్డుసభ్యులు ,ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ఓ మహిళపై ఇంతగా విరచుకుపడాలా : స్థానిక ప్రజలు

**-డాబాల్లో తాగటానికి,అమ్మటానికి అనుమతించాలా : సిఐ**



శ్రీకాళహస్తి, అక్టోబర్ 1 ప్రభాతవార్త : ఓ మహిళ బతుకుజీవనం కోసం ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపు కుంటుం డగా ఆమె భర్త కోసం పోలీసులు శుక్రవారం రాత్రి జరిపిన జులం సర్వత్రా చర్చనీ యాంశంగా మారింది. ఓ మహిళ,తాను పెద్దా ఆపరేషన్ చేయించు కుందంటే లెక్క చేయక ఆమెను తన్నుకుంటూ వాహనంలో ఎక్కించటానికి ఆమె ఏమైనా హత్య చేసిందా? సామాజిక వ్యతిరేక కార్య క్రమాలు నిర్వహి ంచిందా? అనేది పట్టణంలో చర్చనీ యాంశంగా మారింది. ఓ మహిళ పోలీసు అధికారి అయి ఉండి ఇలా వ్యవహారించటం ఇది ప్రజా స్వామ్యమా? లేక నియంతృత్వమా? అనే చర్చ చోటు చేసుకుంది.అయితే పుణ్యక్షేత్రం పట్టణానికి పరి సరాల్లో కొందరు డాబాలు ఏర్పాటు చేసుకొని రేయింబవళ్ళు బార్‌ల్లా మార్చి పగలు రేయి తేడా లేకుండా మద్యం సేవించటానికి అనుమతిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తుంటే పోలీసులు కళ్ళు మూసుకొని ఉండాలా? అని సిఐ ప్రశ్నిస్తున్నారు. ఓ మహిళను పోలీసుస్టేషన్‌కు లాక్కెళ్ళిన సంఘటన కుత కుత లాడుతుంది.

శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ కాలనీలోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకురాలు ధనలక్ష్మీ శుక్రవారం రాత్రి వ్యాపారం చేసుకుంటుండగా సమయానికి మించి తెరచి ఉండటంతో అక్కడకు ఓ కేసు విచారణకు వచ్చిన సిఐ అంజూయాదవ్‌తో వివాదం చోటుచేసుకుంది. సిఐ అడిగిన ప్రశ్నకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు,దాంతో సిఐ విచక్షణా రహితంగా వ్యవహారించిదని వివాదం చోటు చేసుకుందని తెలిసింది.అయితే అక్కడ సిఐ, ధనలక్ష్మీపై విరుచుకుపడినట్లు వీడియోలు వైరల్ అయ్యాయి.ఇందులో సిఐ అంజూయాదవ్, ధనలక్ష్మీలు పెనుగులాడటం, పలుమార్లు ధనలక్ష్మీని పోలీసు జీపులో ఎక్కించటానికి సిఐ వ్యవహారించిన తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.ఇంత దారుణమా? అంటూ చూపరులు పెదవి విరుస్తున్నారు. పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళి కుళ్ళబుడిచారని,తమపై గంజాయి,మద్యం విక్రయాల కేసు నమోదు చేస్తామని హెచ్చరించినట్లు ప్రచారం జరుగుతుంది.

**డాబాల్లో మద్యం విక్రయించుకోవాలా? సిఐ**
వివాదాస్పదమైన సిఐ దాడికి సంబంధించి ప్రభాతవార్త సిఐ అంజూ యాదవ్‌ను వివరణ కోరగా ఆమె ఇలా తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని బైపాస్‌లో హరినాయుడు డాబా నిర్వహిస్తున్నారని అక్కడ నిత్యం మద్యం విక్రయిస్తుంటారని పలుమార్లు దాడి జరిపి హెచ్చరించామన్నారు. శుక్రవారం దాడి చేయగా అక్కడ మద్యం తాగుతూ రాజకీయ, మీడియా వారు వున్నారని వివరించారు. మద్యం సిసాలతో పాటు హరి నాయుడును అదుపులో తీసుకొని కేసు నమోదు చేసామన్నారు. అయితే హరి నాయుడు పోలీసు స్టేషన్ నుంచి వెళ్ళగా ఆతన్ని వెతుక్కుంటూ వారి భార్య నిర్వహించే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్దకువెళ్ళి ఆమె భర్తకు సంబందించి విచారిస్తే ఆమె నిర్లక్ష్యంగా బాధ్యతా రహితంగా వ్యవహా రించారని వివరించారు. పోలీసు స్టేషన్ తీసుకొచ్చే సమయంలో మొరాయించారని దాంతో తోయాల్సి వచ్చిందని వివరించారు. జీపులో ఎక్కిస్తే ఆమె కాళ్ళు బయట పెట్టడం తాను లోపలకు తోయటం జరిగింది తప్ప తాను చేయి చేసుకోలే దన్నారు.మద్యం సీసాలతో హరినాయుడు ఆతని భార్య ధనలక్ష్మీపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## ఇంజనీరింగ్ సిబ్బంది పనితీరు భేష్ : కమిషనర్

తిరుపతి (కార్పోరేషన్) అక్టోబర్ 1 ప్రభాతవార్త: తిరుపతి నగర అభివృద్ధి నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ సెక్షన్‌లో పనిచేసే ఇంజనీర్లు వల్లే జరుగుతోందని నగర కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. ఆమె మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజనీరు మోహన్, మున్సిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంట్రామిరెడ్డిలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె వారితో మాట్లాడుతూ దేశంలోనేతిరుపతి నగరంకు ఓ ప్రత్యేక స్థానం వుందన్నారు. అందుకు తగ్గట్టుగా భక్తులు, యాత్రీకులు, నగర ప్రజలను దృష్టిలో వుంచుకని అభివృద్ది పనులు చేపట్టాలని ఆదేశించారు.ఈ ఆర్థిక సంఘం పనితీరు గురించి కమిషనర్ చర్చిస్తూ జనరల్ ఫండ్ కింద రోడ్లు డ్రైనేజీ కాల్వల నిర్మాణం, త్రాగునీటి సరఫరా , సాలిడ్ మేనేజ్‌మెంట్ తదితర 96 పనులకు 26 కోట్ల 62 లక్షలు కేటాయించగా అందులో ఇప్పటి వరకు ఒక కోటి 51 లక్షల రూపాయలతో 19 పనులు చేశామన్నారు. మరో 29 పనులకు 6 కోట్ల, 85 లక్షల రూపాయలతో జరుగుతున్నాయని తెలిపారు. 15 కోట్ల 64 లక్షల విలువగల35 పనులు టెండర్ దశలో వున్నాయని పేర్కొన్నారు. ఇక 15వ ఆర్థిక సంఘం నిధుల గురించి చర్చిస్తూ 15 పనులకు 11 కోట్ల 27 లక్షల కేటాయించగా అందులో ఇప్పటి వరకు 4కోట్ల, 61 లక్షలతో 7 పనులు పూర్తి చేశామన్నారు. 4 కోట్ల 65 లక్షల రూపాయలతో చేపట్టనున్న పనులు కూడా టెండర్ దశలో వున్నాయన్నారు. మరో 5 పనులు ప్రారంభించాల్సి వుందన్నారు. అలాగే నగరంలో హరిత వనాలు నిధులుతో పచ్చదనం పెంచడం, డివైడర్లకిరువైపుల మొక్కల పెంపకంకు 2 కోట్ల 70లక్షల రూపాయలతో 6 పనులు జరుగుతున్నా యన్నారు. అదేవిధంగా శాఫ్ నిధులు 43 లక్షలతో శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించే పనులు, ఎంపి నిధులు 44 లక్షలతో 7 పనఉలు చేపట్టేందుకు టెండర్లు పిలివనున్నట్లు పేర్కొన్నారు.డ్రైనేజీ కాల్వలో పడి ఇద్దరు మున్సిపల్ సిబ్బంది, మరో వ్యక్తి మృతి చెందారని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. నిత్యం అధికారులు పర్యవేక్షణతో పనులు నిర్వహించాలని సూచించారు. సఫాయి కర్మచారి నిధులు కింద 45 లక్షల రూపాయలతో డ్రైనేజీ శుభ్రం చేసే కార్మికులుకు ఎస్‌టిపి ప్లాంట్ సిబ్బందికి అవసరమైన గ్లౌజులు, హెల్మెట్లు, గమ్‌బూట్లు, సేఫ్టీ యూనిఫారం,గ్యాస్ మ్యానిటర్లు, డిటెక్టర్లు కొనుగోలు చేస్తున్నామని మరో 22 లక్షల రూపాయలతో సీవర్ క్లీనింగ్ మిషన్ తెప్పించడం జరుగుతుందన్నారు. తిరుపతి నగర పాలక సంస్థలో విధి నిర్వహణలో వున్న డీఈలు విజయకుమార్‌రెడ్డి, సంజయ్ కుమార్, దేవిక, రవీంద్రరెడ్డి, గోమతి, మహేష్, ఎలక్ట్రికల్ డీఈ నరేంద్రలుఎప్పటికప్పుడు క్రిందస్థాయి సిబ్బందిని సమన్వయం చేసుకుని తిరుపతి నగరాభివృద్ధికి కృషి చేయాలసి ఆదేశించారు.

## 36వ నేషనల్ గేమ్స్ రాష్ట్ర జుడో కోచ్‌గా కిరణ్‌కుమార్



తిరుపతి ( క్రీడ), అక్టోబర్ 1 ప్రభాతవార్త: గుజరాత్‌లో ఈనెల 29 నుండి అక్టోబర్ 12వ తేది వరకు జరగనున్న 36వ నేషనల్ గేమ్స్‌లో పాల్గొనే ఆంధ్ర ప్రదేశ్ జూడో కోచ్‌గా ఏపి జూడో సంఘం సంయుక్త కార్యదర్శి చీనేపల్లి కిరణ్‌కుమార్ , మేనేజర్‌గా ఏపి జూడో సంఘం కోశాధికారి బి.శ్రీదర్‌లను ఏపి ఒలంపిక్ అసోషియేషన్ కార్యదర్శి ఆర్.కే. పురుషోత్తం నియమించారు. ఈ జూడో క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు యస్. ఖాసింబి. కే. అశ్విని, ఇ.రఘు, టి.అరుణ్ కుమార్, జె.హర్షవర్ధన్ నేషనల్ గేమ్స్‌లో జూడో క్రీ అక్టోబర్7 నుండి 11 వరకు జరుగుతాయని తెలిపారు.
ఫోటోరైటప్

## గ్రావెల్ తరలింపు ఆపండి...-మైన్స్ అధికారులు ఆదేశాలు



సత్యవేడు, అక్టోబర్ 1 ప్రభాతవార్త : అనుమతులు లేకనే అక్రమంగా గ్రావెల్‌ను తమిళనాడుకు తరలిస్తున్నారంటూ వార్త కథనం ప్రచురితం కావడంతో శనివారం చిత్తూరు మైన్స్ అధికారులు తనిఖీ చేసి గ్రావెల్ తరలింపును మైన్స్ అధికారి సుబ్ర మణ్యం ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భ ంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ గ్రావెల్ తవ్వకానికి అనుమతులు పొందిన సర్వే నెంబర్‌లో కాకుండా మరో సర్వే నెంబర్‌లో తవ్వకాలు జరుపుతున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేటతెల్లమైంది. దీంతో మైన్స్ అధికారులు గ్రావెల్ తరలింపు ఆపేశారు. మైన్స్ అధికారులు స్థానిక రెవెన్యూ సర్వేయర్ గిరితో కలిసి గ్రావెల్ తవ్వకాల సర్వే నెంబర్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో మైన్స్ అధికారుల బృందం, స్థానిక రెవెన్యూ సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఇది "వి"" చిత్రం**
సత్యవేడు రెవెన్యూశాఖ విషయానికి వస్తే..అక్రమ గ్రావెల్ తరలింపు పై వీఆర్వోకు ఫిర్యాదుకు గాను ఫోన్ చేస్తు స్విచ్ ఆఫ్ రాగా తహసీల్దార్ మాత్రం…నేను ఎటువంటటి అనుమతులు ఇవ్వలేదు అంటూ చరవాణి వివరణ ఇచ్చారని గ్రామస్తులు తెలియజేశారు. కొందరు అన్నీ తామే చూసుకుంటాం…మీడియా రాకుండా చేస్తామని చెప్పి నిర్వాహకుల నుంచి పలువురు డబ్బులు కూడా దండుకున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అసలు సత్యవేడులో జరుగుతున్న అక్రమ గ్రావెల్ దందా వెనుక ఎవరున్నారన్న అంశం చర్చనీయాంశంగా మారింది. ఇకనైనా మైన్స్ అధికారులు అనుమతులు ఇవ్వడం కాకుండా ఇచ్చిన అనుమతుల ప్రకారం గ్రావెల్ తరలింపు జరుగుతుందా లేదా అని క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే మండలంలో ఇప్పటికీ కొన్ని గ్రామాల నుండి తరలిస్తున్న గ్రావెల్ క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ ఆదాయానికి ఏమేరకు గండి గొడుతున్నారో తెలియవస్తుందని, దీని వెనుక ఉన్న వ్యక్తులు కూడా బయట ప్రపంచానికి తెలుస్తారని మండలవాసులు కోరుతున్నారు.

## రేపు వేనాడుదర్గా 27వ గంధ మహోత్సవం



తడ, అక్టోబర్ 1 ప్రభాతవార్త : తడ మండలం వేనాడు దీవిలో 27వ గంధ మహోత్సవం సోమవారం జరగనుంది. చారిత్రక ప్రసిద్ధి చెందిన అల్లాతాతగా హిందూ ముస్లింలు కొలుస్తున్న వేనాడు దర్గా గంధోత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అయితే రెండేళ్ల కరోనా ఇబ్బందుల కారణంగా ఈ సారి ఘనంగా జరగాల్సిన ఏర్పాట్లు అంతంత మాత్రమే జరుగుతున్నాయి. గ్రామంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ఉద్రిక్తతల నేపథ్యంలో కేవలం ముజావర్లు మాత్రమే ఉత్సవాల ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రచారం కొరవడటంతో గంధోత్సవానికి ఎంతమంది సందర్శకులు వస్తారన్నది కూడా సందేహంగా మారింది. శనివారం ఈ దర్గా వద్ద పెయింటింగ్ పనులు వంటివి చేస్తున్నారు. ఇప్పటికీ అక్కడ పండగ సందడి కనిపించకపోవడం విశేషం. ఇంకో రెండురోజుల సమయం ఉన్న కారణంగా ఏర్పాట్లు ఊపందుకుంటాయని భక్తులు నమ్ముతున్నారు. ఇటువంటి చారిత్రక ప్రసిద్ధి చెందిన దర్గాను రాజకీయ కారణాలతో నిర్లక్ష్యం చేయడాన్ని ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులైనా పట్టించుకొని గంధోత్సవాన్ని ఘనంగా జరిపి ఉంటే అటు భక్తులకు, ఇటు గ్రామస్థులకు కూడా ఉపయోగకరంగా ఉండేదని చెప్పున్నారు.

## ఎంఎల్‌సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం



కోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త : జరగబోవు పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల్లో తూర్పురాయలసీమ పట్టభద్రుల వైసీపీ అభ్యర్థి (చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం) పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రటరీ నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, కోట మండల వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, చిల్లకూరు సాయిప్రసాద్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం కోటలోని ఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మన ప్రాంతానికి చెందిన నాయకుడు శ్యాంప్రసాద్‌రెడ్డిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంఎల్‌సీ అభ్యర్థిగా ప్రకటించడం అంటే ఈ ప్రాంతం చేసుకున్న అదృష్టంగా భావించాలన్నారు. ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు శ్యాంప్రసాద్‌రెడ్డి ద్వారా మనకు అవకాశం లభిస్తుందని చెప్పారు. డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం ఎంఎల్‌సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జరగబోవు పట్టభద్రుల ఎన్నికల్లో మీ ఇంట్లో ఒక సభ్యుడిగా, మీ బిడ్డగా భావించి తనను గెలిపించాలని కోరారు. చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రికి కానుకగా ఎంఎల్‌సీ ఎన్నికలో గెలిచి ఇద్దామన్నారు. అంతకుముందు శ్యాంప్రసాద్‌రెడ్డి పలువురు ఎంపీటీసీ, సర్పంచులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు.

**శ్యాంప్రసాద్‌రెడ్డికి ఘనస్వాగతం**
ఎంఎల్‌సీ అభ్యర్థిగా తొలిసారి ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి కోటలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. బాణాసంచా మోతలతో జై జగనన్న జై శ్యామన్న అనే నినాదాలతో ఆ సభ ప్రాంగణమంతా దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, సిద్దవరం సొసైటీ ఛైర్మన్ పాదర్తి రాధాకృష్ణారెడ్డి, చిల్లకూరు కోదండరామిరెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, మొబిన్‌బాషా, సర్పంచ్ వెంకటరమణమ్మ, జడ్పీటీసీ సభ్యులు ఉప్పల ప్రసాద్‌గౌడ్, ఉప సర్పంచ్ గాది భాస్కర్, తన్నమాల కోటారెడ్డి, గోనుపల్లి మస్తాన్, నాగూర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీలోని అన్ని వర్గాల నాయకులు హాజరయ్యారు.

## రేపు గ్రీవెన్స్‌డే రద్దు

చిత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త: దుర్గాష్టమి పురస్కరించుకొని సోమవారం సెలవు కావడంతో కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నిర్వహించే స్పందన కార్యక్రమంను ఈ వారం రద్దు చేసినట్లు కలెక్టర్ హరినారాయణన్ ఓ ప్రకటనలో తెలిపారు. సమస్యలపై అధికారులకు వినతులు సమర్పించడానికి ప్రజలు ఎవ్వరు సోమవారం శ్రమకోర్చి జిల్లా కేంద్రం చిత్తూరుకు రావద్దని ఆయన కోరారు.

## అన్నపూర్ణాదేవిగా మరగదాంబిగ అమ్మవారు!



కాణిపాకం, అక్టోబర్ 1 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ మరగదాంబిగా సమేత మణికంఠేశ్వర ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారు అన్న పూర్ణాదేవి అలంకారంతో భక్తులను కటాక్షించారు. గత నెల 26 నుండి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఆలయ ముఖ్య అర్చకులు సోమశేఖర గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి,అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.అలాగే అమ్మవారి ఉత్సవమూర్తిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి పూజలు చేశారు. సాయంత్రం ఆలయంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించగా,రాత్రి అలంకరించిన అమ్మవారిని ప్రత్యేక పల్లకిపై ఉంచి గ్రామ పురవీధుల గుండా మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,అర్చకులు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో వైభవంగా గరుడసేవ



కాణిపాకం, అక్టోబర్ 1 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీదేవి భూదేవిసైత వరదరాజులస్వామి ఆలయంలో గరుడసేవ శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తిరుమలలో గరుడసేవ నిర్వహించే క్రమంలోనే కాణిపాకంలోని వరదరాజుల స్వామి ఆలయంలో గరుడసేవ నిర్వహిం చడం అనవాయితీ. ఈ కార్యక్రమానికి కాణిపాకంకు చెందిన యాదవ వంశస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ మేరకు ఉభయదా రులచే ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహిం చారు. అలాగే రాత్రి అలంకరించిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను గరుడవాహనంపై వుంచి ప్రకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ ఉభయదారులు, ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, అధికారులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకరణలో ఎల్లమ్మ

**హంస వాహనంపై విహరించిన గ్రామదేవత**



చంద్రగిరి, అక్టోబర్ 1 ప్రభాతవార్త: చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకరణలో చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు హంస వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలను ఆలయ ఛైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి జిల్లా దేవాదాయ శాఖ అధికారి, ఆలయ ఈఓ పుట్టా రామకృష్ణారెడ్డి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు శనివారం అమ్మవారికి వేకువజామున అభిషేకం జరిపించారు. తదుపరి విశేష అలంకరణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తిని వేంచేపుగా ఆలయ పడికావలికి తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు సూరి స్వామి అమ్మవారిని వివిధరకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి హంస వాహనంపై అధిష్టింపజేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, బ్యాండుబాజాల నడుమ ఓంశక్తి మాలధారణ గావించిన భక్తుల భజనలతో అమ్మవారి వాహనసేవ కన్నుల పండువగా సాగింది. దాతలకు ఆలయ ఛైర్మన్, ఈఓ దర్శన ఏర్పాట్లు గావించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఆల్ఇండియా థలసైనిక్‌లో ఎన్‌సిసి క్యాడెట్ కీర్తికి బంగారుపతకం




చిత్తూరురూరల్, అక్టోబరు 1 ప్రభాతవార్త: గత నెల సెప్టెంబరు 14నుంచి 25వ తేది వరకు జరిగిన ఆల్ఇండియా థలసైనిక్ ఎన్‌సిసి శిబిరంలో ఎన్‌సిసి తిరుపతి గ్రూప్ హెడ్‌క్వార్టర్‌లో వున్న 35 ఆంధ్రబెటాలియన్ చిత్తూరుకు చెందిన పివికెయన్ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్ వి. కీర్తి పాల్గొని బంగారుపతకం సాధించిందని కమాండింగ్ ఆఫీసరు కల్నల్ అజయ్‌బస్‌నెట్ తెలిపారు. శనివారం 35 బెటాలియన్ ఎన్‌సిసి కార్యాలయంలో కీర్తికి అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించిన కీర్తి చిత్తూరు, మదనపల్లె, అన్నమయ్య, తిరుపతి జిల్లాల నుంచి ఒకే ఒక మహిళా క్యాడెట్‌గా పాల్గొన్నట్లు పేర్కొన్నారు. క్యాంప్ నందు జరిగిన ఫైరింగ్, జడ్జింగ్‌డిస్టెన్స్, ఫీల్డ్‌సిగ్నల్, ఇతర క్రీడల్లో పాల్గొని బంగారుపతకం సాధించిందన్నారు. అలాగే డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ నందు ఎన్‌సిసి క్యాంప్‌ట్రైనింగ్‌కు సదుపాయాలను కల్పించిన జిల్లా కలెక్టర్, ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా కీర్తిని కమాండింగ్ ఆఫీసరు కల్నల్ అజయ్‌బస్‌నెట్, అడ్మినిస్ట్రేటివ్‌ఆఫీసరు లెఫ్టనెంట్ కల్నల్ రంగనాధన్, పివికెయన్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి, ఎన్‌సిసి అధికారి లెఫ్టనెంట్ రమేష్‌లు తదితరులు అభినందించారు.